చేనేత ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

చేనేత కార్మికులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే విజయుడు

రాజోళి, డిసెంబర్ 6 : చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులను, చేనేత రంగాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చేనేత విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సీనియర్ చేనేత కార్మికులకు సన్మానించారు. కార్యక్రమంలో చేనేత ఏడీ గోవిందయ్య, ప్రత్యేక అధికారి డీసీవో శ్రీనివాసులు, చేనేత సంఘం ఇన్ చార్జి అధ్యక్షుడు శ్రీనివాసులు, నిషాక్, ఏడీవో ఉపేంద్ర, మహేశ్, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం చిన్నచూపు

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు

గట్టులో ధాన్యంలో కొనుగోలు కేంద్రంలో వడ్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు

గట్టు, డిసెంబర్ 6 : ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు విమర్శించారు. గట్టులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వడ్లను అమ్ముకున్న తర్వాత మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలపై రైతులు ఆసక్తి చూపడంలేదని ఎద్దేవా చేశారు. రైతులపై బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన చొరవ కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, శ్రీరాములు, పచ్చర్ల శ్రీనివాసులు, మల్లికార్జున్, బాసు గోపాల్, రామునాయుడు, భాస్కర్, సామేల్, కృష్ణ,రవి,గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వీపనగండ్ల కేజీబీవీని తనిఖీ చేస్తున్న బీఆర్ఎస్వీ విద్యార్థి బృందం

వీపనగండ్ల, డిసెంబర్6: విద్యార్థులపై నిర్లక్ష్యం వీడి..పురుగులు, బొద్దింకలు లేని నాణ్యమైన ఆహారం అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి శివ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఐపీఎస్, మాజీ గురుకుల కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు..గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా..శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీని తనిఖీ చేసి స్థితిగతులను పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రస్తుతం గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ జరిగి ఎంతో మంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. చాలీచాలని మెస్ చార్జీలు ఇవ్వడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక ఇబ్బందులకు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్వీ నాయకులు అమరేందర్, శివ ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్, మాన్సూర్ పాల్గొన్నారు.

ప్రణాళికతో అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 6 (నమస్తే తెలంగా ణ) : నియోజకవర్గ ప్రజల అవసరాలను తీరుస్తూ, ప్రణాళికతో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వనపర్తిలో 500 బెడ్ల దవాఖానకు ఈనెల 21వ తేదీ సీఎంతో శంకుస్థాపన చేయిస్తామన్నారు. పెబ్బేరును రెవెన్యూ డివిజన్ చేస్తున్నామని, వనపర్తిలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, అదనంగా పోలీస్ సీఐ-2 కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. రూ.544 కోట్లతో ఇరిగేషన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు మంత్రికి అందజేస్తామని తెలిపారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్‌కు రూ.100కోట్ల తో సీఎంకు ప్రతిపాదన పంపామని, వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అమృత్ స్కీం ద్వారా రూ. 71 కోట్లు మంజూరయ్యాయని, ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా రూ.30 కోట్లతో జీపీ భవనాలు, సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ కాలనీల అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరయ్యాయని, గతంలో పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి రూ.280 కోట్లను విడుదల చేయించి, పనులను పూర్తి చేయిస్తామని తె లిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, నాయకులు చీర్ల చందర్,వెంకటేశ్, శంకర్ నాయక్, శరబంద, సత్యం సాగర్, సతీశ్, శ్రీహరి పాల్గొన్నారు.

లాభాల బాటలో వనపర్తి డిపో

వనపర్తి టౌన్, డిసెంబర్ 6 : వనపర్తి ఆర్టీసీ డిపో రూ.11కోట్లతో లాభాల బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాలను ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు జయసుధ, సత్యంసాగర్, నారాయణ, మేనేజర్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరాహార దీక్ష

వనపర్తి టౌన్, డిసెంబర్ 6: జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షను రాష్ట్ర నాయకులు శ్రీధర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులను ఎంటీఎస్ పద్ధతిలో రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వాహిద్ ఉన్నారు.

రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తిలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైర్‌పర్సన్, వైస్‌వైర్మన్, కౌన్సిలర్లు

గట్టులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు అంజలి ఘటిన నాయకులు , ప్రజాప్రతినిధులు, ప్రజలు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, డిసెంబర్ 6 : రాజ్యాంగ నిర్మాతకు ఊరూరా ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళులర్పించారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో ఆయా గ్రామాలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, అంబేద్కర్ చౌరస్తాలోని విగ్రహానికి, పెబ్బేరు మండలంలో రంగాపురంలో విగ్రహానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పొల్కెపహాడ్‌లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెబ్బేరులో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కరెస్వామి, కౌన్సిలర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదనాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గట్టు బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూ లమాల వేసి ఆయన నివాళులర్పించారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంగిడి బస్వరాజు అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గట్టులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధరూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేశ్ నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా పేదలకు పెన్నిధిగా మారాడని దండోరా జాతీయ కార్యదర్శి కొంకల భీమన్న అన్నారు. శాంతినగర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

శాంతినగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బిజ్వారంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పొల్కెపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


ఆత్మకూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అలంపూర్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైతన్య యువజన సంఘం సభ్యులు

చిన్నతాండ్రపాడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అయిజ పట్టణంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఖిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

పీహెచ్‌సీ తనిఖీ

కేజీబీవీలో కోడింగ్ పాఠశాలలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

గోపాల్‌పేట, డిసెంబర్ 6 : ప్రస్తుతం సాంకేతికత వేగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థులకు కోడింగ్, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కోడింగ్ పాఠశాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మూడు నెలల పాటు పైతాన్ కోడింగ్ నేర్పిస్తారని, విద్యార్థులకు ఏ సందేహం ఉన్నా ఈ లైవ్ స్ట్రీమింగ్‌లో ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. కోర్సు పూర్తయిన అనంతరం ఇందులో పట్టు సాధించిన వారికి సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. కోర్సులో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్న్‌షిప్ అవకాశం కూడా లభిస్తుందని చెప్పారు. అనంతరం పాఠశాలలో వంట సామగ్రి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతం చెక్ చేసి తూకం వేసి మిల్లులకు పంపాలన్నారు. రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

వనపర్తి టౌన్, డిసెంబర్ 6: అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇండ్లు సర్వే యాప్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని, యాప్‌లో సర్వే పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోనే ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాప్‌లో సర్వేను పకడ్బందిగా చేయాలని సూచించారు. శనివారం నుంచి ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. రాబోయే 15 నుంచి 20 రోజుల్లో ఈ సర్వేను పూర్తి చేయాలన్నారు. ప్రతి సర్వేయర్ రోజూ 20 నుండి 30 అప్లికేషన్లు సర్వే చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వరు జెడ్పీ సీఈవో యాదయ్య, డీఈ హౌసింగ్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టరు సంచిత్ గంగ్వార్, జి.వెంకటేశ్వర్లుతో కలిసి లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ముందుకొచ్చిన లే అవుట్లపై చర్చించారు. సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజినీర్ మల్లయ్య, ఆర్ అండ్ బి ఇరిగేషన్ అధికారులు , మున్సిపల్ అధికారులు , లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలం ఓఆర్‌సీ రద్దు చేయాలి

పెబ్బేరు, డిసెంబరు 6 : వివాదస్పద పెబ్బేరు సంత స్థలం సంతకే దక్కాలని కోరుతూ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి సభ్యులు శుక్రవారం హైదరాబాద్ ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 392, 405 సర్వేనెంబర్లలోని 30.19 ఎక రాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకో వడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ స్థలం లో జరుగుతున్న సంత నిర్వహణ ప్రశ్నార్థకమైందని, సంతపై ఆధారపడ్డ వందల కుటుంబాలు నష్టపోయే ప్రమా దముందని వారు తెలిపారు. సంత స్థలానికి ఇచ్చిన ఓఆర్‌సీ ని ప్రభుత్వం తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

మల్దకల్, డిసెంబర్ 6 : కాంగ్రెస్ ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న ఇంతవరకు దివ్యాంగులు హామీలు నేరవేర్చలేదని బీఆర్ఎస్ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ఆరీ ఫ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసరా పింఛన్ రూ.6 వేలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతిమహిళకు నెలకు రూ.2500 పథకాలతో పాటు రైతులకు ఎన్నో పథకాలు పేరిట కాంగ్రెస్ అధికారంలోని వచ్చిందని ఏడాది కాలం పూర్తయిన నేటికి ఎలాంటి పథకాలు అమలు కాలేదన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దివ్యాంగుల పింఛన్ రూ. వెయ్యి నుంచి రూ.4 వేల వరకు పెంచిన ఘనత కేసీఆర్ దక్కుతుందన్నారు. తమ హామీలు నేరవేర్చక పోతే రాబోయే రోజుల్లో అమరణ నిరాహార దీక్ష చేపడుతున్నామని వారు హెచ్చరించారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

ధరూరు, డిసెంబర్ 6 : జాతీయస్థాయి రగ్బీ పోటీలకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు (స్టేట్ రగ్బీ కోఆర్డినేటర్) తెలిపారు. నవంబర్ 30 నుంచి ఈనెల 2 వ తేదీ వరకు మహబూబ్‌నగర్ స్టేడియంలో జరిగిన అండర్-14 పోటీలో తొమ్మిదో తరగతి తిరుమలేశ్, ఎనిమిదో తరగతి ఉరుకుందమ్మ పాల్గొని ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల బీహర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారని వాటిలో ప్రతిభ చూపి పాఠశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

సరస్వతీ విగ్రహం ప్రారంభం

వడ్డేపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని కొంకల జెడ్పీ హెచ్ ఎస్‌లో గతంలో ఉన్న సరస్వతీ విగ్రహం శిథిలావస్థకు చేరడం తో 2006-07 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వపు విద్యార్థులు చందాలు పోగు చేసి రాతి విగ్రహాన్ని కర్నూల్‌లో కొనుగోలు చేసి శుక్రవారం పాఠశాలలో ప్రతిష్ఠించారు. అలాగే పాఠశాల గేటుకు కూడా మరమ్మతులు చే యించారు. కార్య క్రమంలో ప్రవీణ్, హరికృష్ణ, పావని, భీ మేశ్, తిరుమలేశ్, శివ, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యమైన సరుకులను అందిస్తున్నాం

అయిజ, డిసెంబర్ 6 : అయిజ వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు స్వల్ప, ధీర్ఘకాలిక రుణాలు, ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్‌తోపాటు సింగిల్ విండో సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన నిత్యావసర సరకులను తక్కువ ధరలకే విక్రయిస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన 40మంది విద్యార్థులు అయిజ పట్టణంలోని సింగిల్ విండో సూపర్ మార్కెట్‌ను సందర్శించారు. సింగిల్ విండో ద్వారా గొర్రెలు, బర్రెలు, భూములు, గృహనిర్మాణాలు, బంగారం తాకట్టుపై రుణాలు, ఉన్నత విద్యాభ్యాసం కోసం రుణాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేశ్, ఇన్‌స్పెక్టర్ శిరీష, కవిత, సీఈవో మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురెదురుగా బైకులు ఢీ

వనపర్తి టౌన్, డిసెంబర్ 6 : వనపర్తి మండలం అంజనగిరి గ్రామ ప్రధాన రహదారిపై ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని వ్యక్తులకు గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం వనపర్తి నుంచి పాన్‌గల్ వైపు, పాన్‌గల్ నుంచి వనపర్తికి వస్తున్న బైక్‌లు రెండు ఎదురెదురుగా ఢీకొనడంతో గాయాల పాలయ్యారు. రెండు వాహనాలు ధ్వంసం కావడంతోపాటు బైక్‌పై ఉన్న వాహనదారులకు తీవ్రగాయాలయ్యాయి. వారిని గ్రామస్తులు జిల్లా దవాఖానకు చికిత్స కోసం తరలించారు. వారితో సెల్‌ఫోన్ లేకపోవడంతో ఏ గ్రామస్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అదేవిధంగా వనపర్తి పట్టణ కేంద్రంలో ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌కు చెందిన బుచ్చారెడ్డి శుక్రవారం ఉదయం పెండ్లికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటిని వచ్చాడు. ఇంటిని పరిశీలించగా రెండు తులాల బంగారు అపహరణకు గురైందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బస్సు , బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

ధరూరు, డిసెంబర్ 6 : రోడ్డు పక్కన రైతు తన పొలంలో చెత్తకు నిప్పంటించడంతో రేగిన పొగ కారణంగా వాహనదారులకు రోడ్డు కనిపించక బైక్, బస్సు ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థులకు గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని స్కూల్ పిల్లలను ఎక్కించుకొని సాయంత్రం ఆర్టీసీ బస్సు 5:30గంటల మన్నాపురం బయలుదేరింది. ఈ క్రమంలో రైల్వే బ్రిడ్జ్ తర్వాత రోడ్డు పక్కల రైతు పొలంలో వ్యర్థాలను అంటించడంతో దట్టంగా పొగ రేగింది. ఇద్దరు విద్యార్థులు మన్నాపురం నుంచి బైక్‌పై ధరూరు వస్తుండగా పొగ ప్రభావం వల్ల రోడ్డు కనపబడకపోవడంతో ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో విద్యార్థులు పుస్తకాలు మంటలో పడి కాలిపోయాయి. ఇద్దరికి గాయాలు కాగా వారు కూడా పాఠశాల విద్యార్థులే కావడం గమనార్హం. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిస్థితి సమీక్షించి విద్యార్థులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి

- కలెక్టర్ సంతోష్

బ్యాంకర్లతో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల,డిసెంబర్6: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని కలెక్టర్ సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అదనపు కలెక్టర్ నర్సింగరావులతో కలిసి శుక్రవారం బ్యాంకర్లతో రుణాల మంజూరిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న వనపర్తి జిల్లాకు సీఎం వస్తున్న సందర్భంగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంకు రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి కల్పించే విధంగా రుణాలు అందించాలన్నారు. జిల్లాకు కేటాయించిన రూ.100కోట్ల రుణ లక్ష్యాన్ని ఈ నెల 20వరకు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎల్డీఎం అయ్యపు రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్‌బాబు జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

అర్హులు పైరవీకారులను ఆశ్రయించొద్దు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి

అమరచింత, డిసెంబర్ 6: అర్హులకే గుర్తించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయనున్నదని, అర్హులు పైరవీకారులకు ఆశ్రయించకుండా దరఖాస్తులను ప్రత్యేక సెల్ అధికారులకు అందజేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం వద్ద 53మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ గోపితో కలిసి శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవికుమార్, టీపీసీసీ కల్లు గీతకార్మిక సంఘం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఉన్నారు. అనంతరం సింగంపేటలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ఆత్మకూర్, డిసెంబర్ 6 : మండలంలోని జూరాల, గుంటిపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనం పనులకు శుక్రవారం మక్తల్ ఎమ్